ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ.21.09.2025 సమయం. 1310 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రపంచాన్ని శాసించగల శక్తి మన దేశ యువతకు ఉందని కేంద్ర బొగ్గు , గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి చెప్పారు.
2. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎల్లుండి మేడారంలో పర్యటిస్తారు. ఆ క్షేత్రం అభివృద్ధికి రూపొందించిన మాస్టర్ ప్లాన్ ను ఖరారు చేస్తారు.
3. కేంద్ర ప్రభుత్వం అదనంగా కేటాయించిన యూరియాను ఈనెల సరఫరా చేయనున్నట్లు వ్యవసాయ శాఖమంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు చెప్పారు.
4. ప్రకృతిని ఆరాధించే బతుకమ్మ పేడుకలు ఈరోజు నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమవుతాయి.

------------------------

**నమో యువ రన్**

మాదక ద్రవ్యాల నుంచి దేశాన్ని విముక్తం చేయాలన్న నినాదంతో యువతలో చైతన్యం తీసుకు వచ్చేందుకు 3 K పరుగు చేపట్టిన్నట్లు కేంద్ర బొగ్గు , గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి చెప్పారు. సేవా పక్వాడాలో భాగంగా భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో ఈ ఉదయం నమో యువ పరుగును నిర్వహించారు. మేధస్సుతో ప్రపంచాన్ని శాసించగల శక్తి మన భారత యువతకు ఉందన్నారు.

**BYTE – KISHAN REDDY**

ఈ నమో యువ పరుగును కేంద్ర మంత్రి ప్రారంభించగా.. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం నుంచి మొదలై.. సచివాలయం, ఎన్టీయార్ మార్గం గుండా నెక్లెస్ రోడ్ వరకు కొనసాగింది.

**DESK**

**ముఖ్యమంత్రి మేడారం**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎల్లుండి మేడారం వెళ్తారు. అభివృద్ధిపై క్షేత్రస్థాయిలో సందర్శించి , అక్కడే సమీక్షించి పలు సూచనలు చేస్తారు. పూజారుల సూచనల మేరకు వారి ఆమోదంతో సమ్మక్క సారలమ్మ క్షేత్రంపై రూపొందించిన అభివృద్ధి ప్రణాళిక నమూనాలను ముఖ్యమంత్రి అక్కడే ఖరారు చేస్తారు. ఈ అంశంపై నిన్న అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ పనుల కోసం సాంకేతిక నిపుణుల కమిటీని నియమించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. మేడారంలో ఆలయ ఆవరణను మరింత విస్తరించాలని , గద్దెలను యథాతథంగా ఉంచి సంప్రదాయాలను తూచా తప్పకుండా గౌరవించాలని ఆదేశాలు జారీ చేశారు. గిరిజన సంప్రదాయం ఉట్టిపడేలా స్వాగత తోరణం డిజైన్లు రూపొందించాలన్నారు.

**PN**

**వీసాలపై రేవంత్**

H-1B వీసాలపై అమెరికా ప్రభుత్వం తాజా నిర్ణయంపట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. అమెరికాకు ఇంతకాలం సేవలందించిన మన సాంకేతిక నిపుణులు , నైపుణ్య ఉద్యోగుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని , ఈ సమస్యను సామరస్యంగా పరిష్కరించడానికి భారత ప్రభుత్వం ఒక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని రేవంత్ రెడ్డి సోషల్ మీడియా పోస్ట్ లో కోరారు. అలాగే , మన తెలుగు టెక్నీషియన్ల బాధలు ఊహించలేనివని, ఈ సమస్యను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని ప్రధానమంత్రి , విదేశాంగ మంత్రికి విజ్ఞప్తి చేశారు.

**PN**

**తుమ్మల యూరియా**

రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి మేరకు కేంద్ర ప్రభుత్వం యూరియా కేటాయింపులు పెంచిందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఈ నెలకు మొత్తం 2.87 లక్షల టన్నుల యూరియా సరఫరాకు ఆదేశాలు జారీ చేసిందని , ఇందులో ఇప్పటికే 1.44 లక్షల టన్నులు రాష్ట్రానికి చేరుకున్నాయని మంత్రి తెలిపారు.

అదనంగా కేటాయించిన దిగుమతి యూరియాలో 60 వేల టన్నులు ప్రస్తుతం రవాణాలో ఉన్నాయని.. ఇవి రెండు రోజుల్లో వివిధ పోర్టుల నుంచి రాష్ట్రానికి చేరుకుంటాయని ఆయన వివరించారు. రానున్న వారం రోజుల్లో మరో 50 వేల టన్నులు, ఆ తర్వాత మూడు రోజులకు 33 వేల టన్నులు వస్తాయని మంత్రి తుమ్మల వెల్లడించారు. ఈ అదనపు సరఫరాతో యూరియా కొరత పూర్తిగా తీరిపోతుందని... రైతులు ఇబ్బందులు పడాల్సిన అవసరం ఉండదని వ్యవసాయ మంత్రి భరోసా ఇచ్చారు.

**PN**

**జగిత్యాల జీఎస్టీ**

కేంద్ర ప్రభుత్వం జీఎస్టీని సవరించడం ద్వారా సామాన్యుల జీవనోపాధి మెరుగు పడడంతో పాటు.. కొనుగోలు స్థోమత కూడా పెరుగుతుందని జగిత్యాల జిల్లాకు చెందిన ఆర్థిక నిపుణులు డాక్టర్ గోపాల్ శాస్త్రి అన్నారు. ఆయన ఆకాశ వాణితో మాట్లాడుతూ...

**BYTE GOPAL SHASTRY**

**PTC JAGITYALA**

**హెల్త్ మినిస్టర్**

జీవనశైలి వ్యాధుల సమస్యలు పెరుగుతున్న నేపథ్యంలో వైద్య వ్యవస్థలో మార్పులు రావాల్సిన అవసరం ఉందని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. రాష్ట్రంలో కిడ్నీ, కేన్సర్ జబ్బులు పెరగడంపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 102 డయాలసిస్ సెంటర్లు ఉండగా... 7వేల 550 మంది డయాలసిస్ చేయించుకుంటున్నారని , ఆరోగ్య శ్రీ కింద మరో 5వేల 60 మందికి ఉచితంగా సేవలు అందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో కొత్త డయాలసిస్ సెంటర్ల ఏర్పాటుపై ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులతో నిన్న ఆయన సమీక్షించారు. ఆరోగ్యకరమైన జీవన విధానంపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ఆయా జబ్బులకు చికిత్స అందించేందుకు అనుగుణంగా హాస్పిటల్స్ తయారు కావాలన్నారు.

**PN**

**పార్టీలకు నోటీసులు**

రాష్ట్రంలో గుర్తింపు లేని పది రాజకీయ పార్టీలకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి షోకాజ్ నోటీసులు జారీ చేశారు. వాటి కార్యకలాపాలపై వివరణ ఇవ్వాలని ఆదేశిస్తూ, వచ్చేనెల 10లోపు సమాధానం ఇవ్వకపోతే గుర్తింపు రద్దు చేసే అవకాశం ఉందని హెచ్చరించారు. జిల్లాల కలెక్టర్లు , జిల్లా ఎన్నికల అధికారులు ఈ నోటీసులు అందజేయాలని , ప్రజలకు తెలియజేయాలని ఆదేశించారు. నోటీసులు అందుకున్న పార్టీల్లో బహుజన రాష్ట్రమ్ సమితి , ఇండియన్ రక్షక నాయకుడు పార్టీ , జై మహా భారత్ పార్టీ , జై స్వరాజ్ పార్టీ , మజ్లిస్ మార్కజ్-ఏ-సియాసీ పార్టీ, నవ ప్రజా రాజ్యం పార్టీ, న్యూ ఇండియా పార్టీ, ప్రజా స్వరాజ్ పార్టీ, శ్రమజీవి పార్టీ, తెలంగాణ ఇంటి పార్టీ ఉన్నాయి.

**PN**

**భద్రాద్రి బ్యాంకర్ల రివ్యూ**

ప్రభుత్వం నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనలో భాగంగా సంబంధిత వర్గాలకు సకాలంలో రుణాలు అందజేసి బ్యాంకర్ లు సహకరించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. భద్రాచలం సబ్ కలెక్టర్ మ్రీణాల్ శ్రేష్టతో కలిసి జిల్లాలో ఉన్న బ్యాంకర్లు , జిల్లా అధికారులతో రైతులకు రుణాల పంపిణీ , స్వశక్తి సంఘాల రుణాలు రికవరీ , పీఎం స్వానిధి రుణాలు,ఎఫ్.పి.ఒల ఏర్పాటు , ఇతర అంశాలపై కలెక్టర్ నిన్న సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.

**PTC - BKGM**

**బతుకమ్మ ఓవరాల్**

ప్రకృతిని, పూలను దైవంగా పూజించే బతుకమ్మ వేడుకలు ఇవాల్టితో ప్రారంభం అవుతాయి. తొలిరోజు ఎంగిలిపూల బతుకమ్మతో ఉత్సవాల కోసం మహిళలు సిద్ధమయ్యారు. తొమ్మిది రోజుల పాటు జరిగే బతుకమ్మ వేడుకలకోసం రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఏర్పాట్లు చేస్తోంది. రాష్ట్రంలోనే అతిపెద్ద పండుగలైన దసరా , బతుకమ్మల కోసం ఈరోజు నుంచి పాఠశాలలకు సెలవులు మొదలయ్యాయి.

**DESK**

**వరంగల్ బతుకమ్మ ఉత్సవాలు**

ప్రభుత్వం బతుకమ్మ ప్రారంభ వేడుకలను హన్మకొండలోని వేయి స్తంభాల దేవాలయంలో నిర్వహించనుంది. తెలంగాణా ప్రభుత్వం. సర్వ పిత్ర అమావాస్యనాడు నిర్వహించే రాష్ట్రస్థాయి ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలను వైభవంగా నిర్వహించేందుకు చారిత్రక వేయి స్తంభాల దేవాలయంలో జరుగుతున్న ఏర్పాట్లపై మా ప్రతినిధి వీణా వాణి మరిన్ని వివరాలు అందిస్తారు.

**వాయిస్ క్యాస్ట్:**

తెలంగాణ రాష్ట్ర పండుగ అయిన బతుకమ్మ పండుగకు ఓరుగల్లు జిల్లా సర్వాంగ సుందరంగా ముస్తాబు అవుతుంది. హన్మకొండ , వరంగల్ జిల్లాల ప్రజలు ఎంగిలిపూల బతుకమ్మను ఘనంగా నిర్వహించడానికి సన్నద్ధమవుతున్నారు. అయితే ఈసారి రాష్ట్రస్థాయి వేడుక హన్మకొండలోని వేయి స్తంభాల దేవాలయంలో నిర్వహించనున్న క్రమంలో ఆలయంలో అన్ని ఏర్పాట్లు చేశారు. ఆలయంలోని మైదానాన్ని చదును చేసి , విద్యుత్ దీపాలంకరణలతో ముస్తాబు చేశారు. లైటింగ్, సౌండ్ సిస్టం, పూలతో డెకరేషన్ చేశారు. రాష్ట్రస్థాయి ఉత్సవం కావడంతో భక్తులు ఎక్కువ మంది బతుకమ్మ ఆడటానికి వచ్చే అవకాశం ఉందని , ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు అన్ని శాఖల సమన్వయంతో మౌలిక వసతులు కల్పించారు. మహిళా పోలీసులతో బందోబస్తు నిర్వహించనున్నారు. జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, gwmc కమిషనర్ చాహత్ బాజ్ పేయి ఈ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించడానికి అధికారులకు సూచనలు చేస్తూ ఏర్పాట్లు చేయిస్తున్నారు. ఈరోజు తెలంగాణ రాష్ట్ర పండుగ అయిన బతుకమ్మ పండుగ తొలిరోజు రాష్ట్రస్థాయి కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తో పాటు, మంత్రులు జూపల్లి కృష్ణారావు , పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ, ధనసరి అనసూయ తదితరులు పాల్గొననున్నారు.

**పీటీసీ - వరంగల్**

**బతికమ్మ పోటీలు**

బతుకమ్మ ఉత్సవాల నేపథ్యంలో సినిమాటోగ్రఫీ శాఖ ఆధ్వర్యంలో ఫిల్మ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ద్వారా "బతుకమ్మ యంగ్ ఫిల్మ్మేకర్స్ ఛాలెంజ్" పేరుతో షార్ట్ ఫిలిం, పాటల పోటీలు నిర్వహిస్తున్నారు. షార్ట్ ఫిల్మ్ నిడివి 3 నిమిషాలకు , పాటల వ్యవధి 5 నిమిషాలకు మించి ఉండకూడదని , ఈ నెల 30వ తేదీ లోగా వీటికి దరఖాస్తులు చేసుకోవాలని సినిమాటోగ్రఫీ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి కోరారు. వీటికి సంబంధించిన కరపత్రం , గోడ పత్రికలను మంత్రి ఆవిష్కరించారు.

డెస్క్

**ఆసిఫాబాద్ బతుకమ్మ**

బతుకమ్మ వేడుకలను సంతోషంగా జరుపుకోవాలని , ప్రతి ఇంట్లో వెలుగులు నింపాలని కోరుకుంటున్నట్లు ఆసిఫాబాద్ గిరిజన గురుకుల డిగ్రీ కళాశాలలో ఆంగ్ల ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న ఉషశ్రీ తెలిపారు. బతుకమ్మ పండుగ ప్రాశస్త్యాన్ని ఆమె ఆకాశ వాణి ప్రతినిధికి వివరిస్తూ...

**డిగ్రీ కళాశాల అధ్యాపకురాలు ఉషశ్రీ వాయిస్ బైట్**

**PTC - ASBD**

**బండి సంజయ్**

కరీంనగర్ జిల్లా కేంద్రం లోని చైతన్య పురి కాలనీ లో ఉన్న శ్రీమహాశక్తి ఆలయాన్ని దేవి నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా విద్యుత్తు దీపాలతో సుందరంగా అలంకరించారు. పరిసర వీధులన్నీ విద్యుత్తు దీపాలతో శోభాయమానంగా మారాయి. అక్టోబరు 2 వరకు దేవీ నవరాత్రత్సవాల నిర్వహణకు అన్ని పూర్తి ఏర్పాట్లు చేశారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా భవాని దీక్ష తీసుకొని నవరాత్రి ఉత్సవాల వరకు ఇక్కడే ఉండి పర్యవేక్షించనున్నారు.

**పీటీసీ - కరీంనగర్**

**<u>వాహనాల రద్దీ</u>**

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలోని పంతంగి టోల్ ప్లాజా వద్ద ఈ రోజు వాహనాల రద్దీ నెలకొంది. దసరా సెలవుల నేపథ్యంలో హైదరాబాద్ –విజయవాడ జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలు గణనీయంగా పెరిగాయి. చౌటుప్పల్ పట్టణంలో జరుగుతున్న రోడ్డు పనుల కారణంగా వాహనాలు నెమ్మదిగా కదులుతుండటంతో టోల్ ప్లాజా వద్ద భారీగా వాహనాలు నిలిచిపోయాయి. పలువురికి గంటల తరబడి ప్రయాణంలో అంతరాయాలు ఏర్పడ్డాయి. అధికారులు ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రయాణికులు అదనపు సమయం కేటాయించుకోవాలని సూచించారు.

**పీటీసీ –యాదాద్రి భువనగిరి**

**వాతావరణం**

ఈరోజు నాగర్ కర్నూల్, నిర్మల్, వనపర్తి జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది.
అలాగే, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ సహా 13 జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో ఒక మోస్తరు వర్షం కురవవచ్చని యెల్లో అలర్ట్ జారీ చేసింది.

డెస్క్

**క్రికెట్**

ఆసియా కప్ టీ-20 క్రికెట్‌లో భాగంగా ఈరోజు దుబాయ్‌లో జరిగే రెండవ సూపర్ ఫోర్ మ్యాచ్‌లో భారత్, పాకిస్థాన్‌తో ఆడుతుంది. ఈ మ్యాచ్ రాత్రి 8 గంటలకు ప్రారంభమవుతుంది. గత వారం జరిగిన మ్యాచ్‌లో పాకిస్తాన్‌పై ఏడు వికెట్ల తేడాతో భారత్ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే.

డెస్క్